క్లుప్తంగా

కూలిన వంతెనను పరిశీలించిన ఎంపీపీ

ముదినేపల్లి రూరల్ : ఇటీవల కుప్పకూలిన మండలంలోని అన్నవరం శివారు దేవరం వంతెనను ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ శనివారం పరిశీలించారు. వంతెన మరమ్మతులు చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. ఇందుకు అవసరమయ్యే నిధులను ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్)తో మాట్లాడి ప్రభుత్వం నుంచి విడుదల చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఎంపీపీ వెంట వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నాయకులు బొర్రా శేషుబాబు, సాక్షి సాయిబాబు, పేర్ని పృథ్వీ ఉన్నారు.

ఢమరుకం సమర్పణ

గుడివాడటౌన్: స్థానిక మెయిన్ రోడ్‌లోని విఘ్నేశ్వరస్వామి వారి దేవస్థానానికి భక్తుడు విస్సంశెట్టి కృష్ణకిషోర్ ఢమరుకం బహూకరించారు. వివరాలను ఆలయ ఈఓ వీడీడీ ప్రసాద్ శనివారం తెలిపారు. ఆలయ పూజా కార్యక్రమాలకు ఉపయోగపడే వస్తువులను భక్తులు ఏర్పాటు చేయడం దేవుని సేవా కార్యక్రమాల్లో భాగం అవుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలకవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

తోట్లవల్లూరు: పది పరీక్షలలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంపీపీ ఈడ్పుగంటి రాజామణి, జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి కోరారు. బొడ్డపాడు గ్రామానికి చెందిన పతం రామకృష్ణ (చిన్ను), సన్నాల ప్రసాద్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు రూ.8,500 విలువైన పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. 53 మంది విద్యార్థులకు ఎంపీపీ రాజామణి, జెడ్పీటీసీ రామ్మోహన్‌రెడ్డి, దాతలు రామకృష్ణ, ప్రసాద్‌తో కలిసి పరీక్ష సామగ్రి అందజేశారు. చినపులిపాక సర్పంచ్ ఆరేపల్లి శివరామకృష్ణ (రాము), ఎంపీటీసీ సభ్యురాలు కాసరనేని అనూరాధ, హెచ్ఎం శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ నాయకులు గోపిశెట్టి ఫణికుమార్, సన్నాల గోపీరాజా, దాసరి ఠాగూర్ పాల్గొన్నారు.

టీడీపీ నేతల వ్యాఖ్యలు హాస్యాస్పదం

పెదపారుపూడి: ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్‌పై టీడీపీ ఇన్‌చార్జి వర్ల కుమార్ రాజా అనుచిత వాఖ్యలు హాస్యాస్పదనంగా ఉందన్నాయని, రాజా చేసిన ఆరోపణలపై ఎక్కడైనా, ఎప్పుడైనా బహిరంగా చర్చకు సిద్ధమని ఎంపీపీ గోగం సురేష్, తోట్లవలూర్లు సచివాలయ కన్వీనర్ నడుకుదిటి రాజేంద్ర సవాల్ విసిరారు. మండల పరిషత్ కార్యాలయంలో నియోజకవర్గ సచివాలయాల కన్వీనర్లతో కలిసి శనివారం మాట్లాడారు. 2014 నుంచి 2019 సంవత్సరాల్లో మీ తండ్రి వర్ల రామయ్య ఆర్టీసీ చైర్మన్‌గా, పామర్రు నియోజకవర్గ టీడీపీ పార్టీ ఇన్‌చార్జిగా ఉన్న సమయంలో అవినీతి ఏవిధంగా చేశారో బహిరంగా చర్చకు తండ్రితో పాటు రావాలన్నారు. మీ తండ్రి చేసిన అవినీతి చిట్టా ఆధారాలతో సహా ఉన్నాయన్నారు. నియోజకవర్గ సచివాలయాల కన్వీనర్లు నడుకుదిటి రాజేంద్ర, జాజుల చిన్నారి, పరసా జగన్ మోహనరావు, ఆంజనేయులు, సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ భవన నిర్మాణ స్థలం పరిశీలన

మండవల్లి: మండవల్లిలో పోలీస్ స్టేషన్ నిర్మాణ స్థలాన్ని జిల్లా ఎస్పీ రాహుల్‌దేవ్ శర్మ శనివారం పరిశీలించారు. ప్రస్తుత పోలీస్ స్టేషన్‌ను రోడ్డు విస్తరణలో చాలా వరకు తొలగించనున్నారు. దీంతో నూతన భవన నిర్మాణానికి స్థానిక ప్రాథమిక పాఠశాల వెనుక ఉన్న సుమారు 25 సెంట్ల ప్రభుత్వ స్థలాన్ని సేకరించారు. ఈ స్థలాన్ని ఎస్పీ పరిశీలించారు. సీఐ వైవీఎల్ నాయుడు,ఎస్ఐలు టి.రామకృష్ణ, షణ్ముఖ సాయి, ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్(రాము),సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నాయకుడికి ఎమ్మెల్యే పరామర్శ

కైకలూరు(కలిదిండి): స్వల్ప అనారోగ్యంతో కలిదిండిలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొండంగి ఎత్తిపోతల పథకం-2 చైర్మన్ నున్న కృష్ణబాబును ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) శనివారం పరామర్శించారు. త్వరగా కోలుకోవాని ఆకాంక్షించారు. ఆస్పత్రి వైద్యులతో కృష్ణబాబు ఆరోగ్య విషయంపై మాట్లాడారు. దొడ్డాకుల పండు, గుడివాడ ఫణికుమార్ ఉన్నారు.

కళలను కాపాడుకోవాలి

పామర్రు: అంతరించిపోతున్న కళలను కాపాడుకోవాలని ఏపీ క్రైస్తవ సంక్షేమ సంఘ అధ్యక్షుడు సాల్మన్ కొల్లాబత్తుల అన్నారు. స్థానిక ప్రతాప్ జూనియర్ కళాశాలలో ఘంటసాల కళాపీఠం అధ్యక్షులైన కాటూరి వెంకట మురళీకృష్ణను శనివారం ఘనంగా సన్మానించారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల సందర్భంగా కళాకారులను సన్మానించారు.ప్రిన్సిపాల్ నున్న మల్లేష్, సభ్యులు ఉప్పలూరి నాగేశ్వరరావు, అర్జా ప్రసాద్, రాంబాబు, ఎస్.శామ్యూల్, జీ సత్యకుమార్, ఆదాము, సాగర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను వివరించాలి

పెదపారుపూడి: సీఎం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వలంటీర్లు, గృహసారథులు ఇంటింటికీ వెళ్లి వివరించాలని మండల సచివాలయల కన్వీనర్ జాజుల చిన్నారి అన్నారు. శనివారం నియోజకవర్గ సచివాలయాల కన్వీనర్లు సమావేశం నిర్వహించారు. ఎంపీపీ గోగం సురేష్ ఐదు మండలాల సచివాలయాల కన్వీనర్లు ఎస్.రాజేంద్ర, జగన్‌మోహన రావు, సురేష్, ఆంజనేయులు పాల్గొన్నారు.

ప్రగతి పరుగులు

- రూ.173 కోట్ల 13 లక్షల 32 వేల అంచనాలతో పనులు
- ఇప్పటికి రూ.102 కోట్ల 21 లక్షల 38 వేలు ఖర్చు
- నియోజకవర్గంలో 30 సచివాలయ భవనాల నిర్మాణం పూర్తి


చటకాయలో ఇటీవల ప్రారంభించిన సచివాలయ భవనం

కైకలూరు: నియోజకవర్గంలో అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయి. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రజల ముంగిటకే ప్రభుత్వ సేవలను తీసుకొచ్చారు. ఇందుకు తగ్గట్టుగా లక్షలాది మంది సచివాలయ సిబ్బందిని నియమించారు. ప్రతి సచివాలయ పరిధిలో నూతన సచివాలయ భవనాలు, రైతు భరోసా, వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లు, పాలశీతలీకరణ కేంద్రాలతో పాటు డిజిటల్ లైబ్రరీలను నిర్మిస్తున్నారు. కొన్ని చోట్ల స్థల సేకరణ జరిగి పనులు జరుగుతున్నాయి.

అంచనాలు ఇవీ..

కైకలూరు నియోజవర్గం కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాల్లో పంచాయతీ రాజ్‌శాఖ ఆధ్వర్యంలో వివిధ పనుల నిమిత్తం రూ.173 కోట్ల 13 లక్షల 32 వేల అంచనాలు రూపొందించారు. వీటిలో ఇప్పటి వరకు రూ.102 కోట్ల 21 లక్షల 38 వేల నిధులను ఖర్చు చేశారు. అంచనాల విషయానికి వస్తే సచివాలయాలకు రూ.31 కోట్ల 60 లక్షలు, రైతు భరోసా కేంద్రాలకు రూ.9 కోట్లు 81 లక్షలు, వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలకు రూ.10 కోట్ల 75 లక్షల 25 వేలు, డిజిటల్ లైబ్రరీలకు రూ.3 కోట్ల 22 లక్షలు, జిల్లా పరిషత్ నిధుల నుంచి రూ.80 లక్షలు, నాడు-నేడు మొదటి విడతలో రూ.6 కోట్ల, 6 లక్షల, 5 వేలు, నాడు-నేడు రెండో విడతలో రూ.31 కోట్లు 22 లక్షల 50 వేలు, ఎంపీ నిధుల నుంచి రూ.2 కోట్ల 94 లక్షలు, సీసీ రోడ్ల నిమిత్తం రూ.26 కోట్ల 50 లక్షలు, ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంటు బ్యాంకు (ఏఐఐబీ) ద్వారా రూ.49 కోట్ల 54 లక్షల 68 వేలు, ముఖ్యమంత్రి అభివృద్ధి నిధుల నుంచి రూ.32 లక్షల 50 వేలు నిధులను అంచనాలుగా రూపొందించారు.

పనుల్లో పురోగతి...

నియోజకవర్గంలో జరుగుతున్న పనుల్లో పురోగతి కనిపిస్తోంది. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) నిర్మాణ పనులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. నియోజకవర్గంలో 79 సచివాలయాలకు


ఆటపాక గ్రామంలో నిర్మించిన సీసీ రోడ్డు

గాను 30 నిర్మాణాలు పూర్తయ్యాయి. వీటికి ఇప్పటి వరకు రూ.16,89,73,000 ఖర్చు చేశారు. రైతు భరోసా కేంద్రాలు 45 భవనాలకు గాను 13 పూర్తయ్యాయి. మిలినవి వివిధ దశల్లో ఉన్నాయి. వైఎస్సార్ ఆరోగ్య కేంద్రాలు నాలుగు మండలాల్లో 55 భవనాలకుగాను 13 నిర్మాణాలు పూర్తి చేశారు. ఏఐఐబీ నిధుల నుంచి మొత్తం 17 రహదారులకు గాను 10 రోడ్లు పూర్తయ్యాయి. ఇందుకు రూ.27,87,57,000 ఖర్చు చేశారు.

సమన్వయంతో అభివృద్ధి..

ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయంతో పనిచేయడం వల్ల నియోజకవర్గంలో నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. ఎమ్మెల్యే డీఎన్నార్ తరచూ అధికారులు, కాంట్రాక్టర్లతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. స్థలాల సేకరణతో ఆయా గ్రామాల సర్పంచ్‌లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. గ్రామాల్లో నూతన సచివాలయ భవనాలతో పాటు ఇతర భవనాలు ప్రారంభమవుతుండటంతో ప్రజలు ప్రభుత్వ పాలనపై హర్షం వ్యక్తం చేస్తున్నారు.

నియోజకవర్గంలో మంజూరైన వివిధ పనులు..

మండలం	సచివాలయాలు	రైతుభరోసా కేంద్రాలు	వైఎస్సార్ హెల్త్ క్లినిక్	బల్క్ మిల్క్ సెంటర్లు	డిజిటల్ లైబ్రరీలు
కైకలూరు	22	8	17	1	5
కలిదిండి	20	12	12	0	4
మండవల్లి	16	13	14	0	6
ముదినేపల్లి	21	12	12	1	5
మొత్తం	79	45	55	2	20

ఇందులో సచివాలయాలు 30, రైతుభరోసా కేంద్రాలు 13, వైఎస్సార్ హెల్త్ సెంటర్లు 13 పూర్తయ్యాయి. మిగిలినవి పనులు జరుగుతున్నాయి.

నాణ్యతా ప్రమాణాలతో పనులు..

నాణ్యత ప్రమాణాలతో నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. మన బడి నాడు-నేడు పథకంలో నియోజకవర్గంలో 36 భవనాలకు గాను రూ.6,06,05000 నిధులను వెచ్చించారు. రెండో విడతలో కైకలూరు, కలిదిండి, మండవల్లి మండలాల్లో 101 పాఠశాలలకు రూ.31,22,50,000 అంచనాలు రూపొందించి, ఇప్పటికి రూ.6,01,20,000 ఖర్చు చేశాం. ఎమ్మెల్యే డీఎన్నార్ కృషితో పనులు వేగంగా జరుగుతున్నాయి.

– పి.సురేష్‌బాబు, పంచాయతీరాజ్ శాఖ డీఈఈ, కైకలూరు

తాగునీటి సమస్య లేకుండా చూడాలి


సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

- ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- పెదపారుపూడిలో గడప గడపకు మన ప్రభుత్వం

పెదపారుపూడి: వేసవి దృష్ట్యా గ్రామాల్లో తాగునీరు ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అధికారులను ఆదేశించారు. గ్రామాల్లో తక్షణం పరిష్కారించాల్సిన సమస్యలపై అధికారులు దృష్టి సారించాల న్నారు. పెదపారుపూడిలోని ఎస్సీ ఏరియాలో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేశారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజవర్గంలో సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, పరిష్కరిస్తున్నామన్నారు. సంక్షేమ పథకాలు అందిచటంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించటంలో అధికారులు చిత్త శుద్ధితో పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకుని రావాలన్నారు. ధాన్యం కొనుగోలు, డ్రెయినేజీ, రేషన్ కార్డుల్లో మార్పులు, పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకుని వెళ్లగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఎంపీపీ గోగం సురేష్, వైఎస్ ఎంపీపీ పొనుగుమాటి రజిని, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, పీఏసీఎస్ బ్యాంక్ అధ్యక్షుడు తుమ్మల కోటేశ్వరరావు, పామర్రు యార్డు డైరెక్టర్లు చీకుర్తి వరప్రసాద్, గోళ్ళ వెంకటేశ్వరరావు, చేబ్రోలు సుజాత, తహసీల్దార్ వి.నాగభూషణం, ఎంపీడీవో టీ.సీతామహాలక్ష్మీ, వైఎస్సార్ సీపీ నేతలు నాగరాజు, బాలు, నాలి రాఘు, శారాబంది, ఉషారాణి, తారాబాయిమ్మ పాల్గొన్నారు.

'పది' పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

హాజరు కానున్న 691 మంది విద్యార్థులు


కూచిపూడిలోని పరీక్ష కేంద్రాన్ని పరిశీలిస్తున్న సీఎస్ శిరీష

మొవ్వ: ఈ నెల 3వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల నుంచి 691 మంది విద్యార్థులు హాజరుకానున్నారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాట్లను ముఖ్య పర్యవేక్షకురాలు శిరీష శనివారం పరిశీలించారు. మండలంలోని 8 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, పెదముత్తేవిలోని ఓ ఎయిడెడ్ పాఠశాల, నిడుమోలు, కాజ, మొవ్వ, కోసూరు గ్రామాల్లోని ప్రైవేటు పాఠశాలల్లోని విద్యార్థులకు ఏర్పాటు చేసిన ఏడు పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు రాయనున్నారు. కాజలో 73 మంది విద్యార్థులు, కోసూరులో 98, పెడసనగల్లులో 90, మొవ్వ-ఏ సెంటర్‌లో 155, మొవ్వ-బి సెంటర్‌లో 147, కూచిపూడిలో 65, నిడుమోలులో 63 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అన్ని ఏర్పాట్లు, మౌలిక సదుపాయాలు పూర్తి చేశారు.

2,714 మంది విద్యార్థులు-14 సెంటర్లు

కైకలూరు: పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు సర్వం సిద్ధం చేశారు. ఈ నెల 3 నుంచి 18 వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారు. ఉదయం 9 గంటలకే విద్యార్థులు సంబంధిత కేంద్రాలకు చేరాలని అధికారులు చెబుతున్నారు. నియోజకవర్గంలో కైకలూరు, కలిదిండి, మండవల్లి, ముదినేపల్లి మండలాలకు సంబంధించి పదో తరగతి విద్యార్థులు మొత్తం 2,714 మంది రాయనున్నారు. ఇందు కోసం 14 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. కైకలూరు మండలంలో 819 మంది విద్యార్థులకు ఆటపాక గవర్నమెంటు హైస్కూల్, ఆటపాక హోలీక్రాస్ స్కూల్, ఆటపాక ఎస్ఎంఎల్‌పీ బాలికల హైస్కూల్, భుజబలపట్నం హైస్కూల్ సెంటర్లు కేటాయించారు. కలిదిండిలో మొత్తం 739 మంది విద్యార్థులకు కలిదిండి జెడ్పీ హైస్కూల్‌లో రెండు సెంటర్లు, భాస్కరరావుపేట, ఆరుతెగళపాడు, కోరుకొల్లులో మూడు సెంటర్లు కలిపి మొత్తం 5 సెంటర్లలో విద్యార్థుల పరీక్షలు రాయనున్నారు. మండవల్లి మండలంలో 485 మంది విద్యార్థులకు మండవల్లి, చింతపాడు జెడ్పీ హైస్కూల్స్‌లో సెంటర్లు ఏర్పాటు చేశారు. ముదినేపల్లి మండలంలో 671 మంది విద్యార్థులకు మదినేపల్లి సహాయమాత స్కూల్, పెదగొన్నూరు, ముదినేపల్లి హైస్కూల్స్‌ను సెంటర్లుగా నిర్ణయించారు.

మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి

- ఎమ్మెల్యే డీఎన్నార్
- కోరుకొల్లులో 'గడప గడపకు మన ప్రభుత్వం'


మహిళకు సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్, నాయకులు

కైకలూరు(కలిదిండి): గ్రామాల్లో మౌలిక సౌకర్యాల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. కోరుకొల్లు గ్రామ జగనన్న కాలనీలో 197వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిపొందిన కుటుంబాలకు సంక్షేమ కరపత్రాలను ఇంటింకీ వెళ్లి ఎమ్మెల్యే అందజేశారు.పలువురు మహిళలు డ్రెయిన్లు ఏర్పాటు చేయాలని, సీసీ రోడ్లు నిర్మించాలని కోరారు. ప్రాధాన్యత క్రమంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అనునిత్యం కృషి చేస్తున్న సీఎం జగన్‌ను ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, అడివి కృష్ణ, పెద్దిరెడ్డి శ్రీ రామ దుర్గాప్రసాద్,జెడ్పీటీసీ సభ్యురాలు బొర్రా సత్యవతి, రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, ఏలూరు జిల్లా వైఎస్సార్ సీపీ సేవాదళ్ అధ్యక్షుడు బలే నాగరాజు, వైస్ ఎంపీపీలు కనకదుర్గా రాణి,నాగలక్ష్మి,ఉపసర్పంచ్‌చన్నంశెట్టినాగరాజు,ఎంపీటీసీ సభ్యురాలు చెన్నం శెట్టి శిరీషా, మండలాల పార్టీ అధ్యక్షులు తిరుమాని రమేష్, భట్రాజు శివాజీ, మోట్రు ఏసు బాబు, డీసీఎంఎస్ డైరెక్టరు దాసి సరోజినిబాయి,సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏ సీఎస్ అధ్యక్షులు, రూరల్ సీఐ వైవీవీఎల్ నాయుడు,ఎంపీడీఓ సీతారాంకుమార్, సచివా లయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరుని శత జయంతి బ్రహ్మోత్సవాలు ప్రారంభం

వానపాముల (పెదపారుపూడి): మండలంలో వానపాముల గ్రామంలో అలివేలు మంగ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ శత జయంతి బ్రహ్మోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. స్వామి వారి ఆలయం నిర్మించి 100 సంవత్సరాలు పూర్తి కావటంతో గామస్తులు అందరూ కలిసి స్వామి శత జయంతి బ్రహ్మోత్సవాలను ఘనంగా జరుపుకుంటున్నారు. ఇప్పటికే ఒకప్పుడు గ్రామంలో ఉండి ఇప్పుడు దూరంగా ఉన్న వారందరూ బ్రహ్మోత్సవాలను తిలకించానికి గ్రామానికి వచ్చారు. గ్రామంలో మహిళలు అందరూ దీపాలు వెలుగించుకుని పురవీధుల్లో తిరిగారు. 5వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 3న అష్టోత్తర శత కలశాభిషేకం, సాయంత్రం కల్యాణం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

అన్నసమారాధన

గుడివాడటౌన్: శ్రీరామనవమి సందర్భంగా స్థానిక దనియాల పేటలో శనివారం భారీ అన్న సమారాధన నిర్వహించారు. సీతారాముల కల్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించిన సందర్భంగా శాంతి నిమిత్తం భక్తులకు అన్న సమారాధన చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. పెద్ద సంఖ్యలో భక్తులు అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు మెరుగుమాల వెంకటేశ్వరారవు, బి.వెంకటేశ్వరరావు, బి.నాగేశ్వరరావు, పి.పాపారావు, జి.పాండురంగారావు, లక్ష్మణరావు, బాలాజీ, రమీజ, కళావతి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

ముదినేపల్లి రూరల్ : పెదపాలపర్రు రామాలయం వద్ద శనివారం అన్నసమారాధన నిర్వహించారు. సీతారామలక్ష్మణ సమేత ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను శుక్రవారం రాత్రి గ్రామంలో ఊరేగించారు. భక్తులు హారతులు ఇచ్చారు. శనివారం నిర్వహించిన అన్న సమారాధనలో రెండు వేల మంది భక్తులు పాల్గొన్నారు. సింగరాయపాలెం బావా జీ మఠంలో కోదండరామస్వామి ఆలయంలో శుక్రవారం రాత్రి రథోత్సవం నిర్వహించారు. ప్రధానఅర్చకుడు ఆసూరి రాంగనాధాచార్యుల ఆధ్వర్యంలో పూజలు చేసి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈఓ శింగనపల్లి శ్రీనివాసరావు పర్యవేక్షణ చేశారు.

అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్


విద్యాశాఖ అధికారులతో మాట్లాడుతున్న విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్

జమీగొల్వేపల్లి (పామర్రు): విలువలతో కూడిన విద్యాబోధన చేయాలని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ప్రవీణ్ ప్రకాష్ అన్నారు. మండలంలోని జమీగొల్వేపల్లి గ్రామంలోని జెడ్పీ హైస్కూల్‌ను ఆయన శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తొలుతగా 7వ తరగతి గది చేరుకుని విద్యార్థుల ఇంగ్లిషు పుస్తకంలో ఓ పేరా కింద విద్యార్థులు రాసిన సమాధానాలను చూసి తప్పులను గుర్తించి సరి చేశారు. విద్యార్థులు అందరూ ఒకే విధంగా తప్పుగా రాసి ఉండటంతో అసహనానికి గురయ్యారు. అనంతరం ప్రవీణ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యాశాఖలో మార్పులను తీసుకువచ్చేందుకు ప్రభుత్వం ఎన్నో వినూత్న చర్యలు చేపడుతోందన్నారు. విద్యా ప్రమాణాలు మెరుగు పర్చేందుకు ఏవిధమైన చర్యలు తీసుకున్నారని అధికారులను ప్రశ్నించారు. తీసుకుంటున్న జీతానికి ధర్మంగా కనీస న్యాయం చేసే విధంగా కృషి చేయాలన్నారు. తప్పించుకునే ధోరణితో ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈనెల 3వ తేదీ నాటికి డీఈవో మూడు నెలలో చేసిన తనిఖీలు తీసుకున్న నిర్ణయాల వివరాలను తనకు అందజేయాలని కాకినాడ ఆర్‌జేడీని ఆదేశించారు.

కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలు

నాడు-నేడు పనులపై అధికారులతో ఆరా తీశారు. పాఠశాలకు సంబంధించిన మొత్తం 34 పనులు ఉండగా ఇప్పటి వరకు 12 పనులు మాత్రమే పూర్తి చేయటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాఠశాలలో నిర్వహిస్తున్న వంట షెడ్డు నిర్మాణం పనులు, మురుగుదొడ్ల నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. నాడు-నేడు పథకంలో పాఠశాలకు రూ.51 లక్షల మంజూరయ్యాయని పనులను క్వాలిటీగా చేయాలన్నారు. కృష్ణా జిల్లా జేసీ అపరాజితా సింగ్, కాకినాడు ఆర్‌జేడీ జీ నాగమణి, డిఈవో తాహెరా సుల్తానా, డీవైఈవో రవి ప్రకాష్, ఎంఈవో పి విజయలక్ష్మీ, ఆర్‌డబ్ల్యూఎస్ ఈఈ వర ప్రసాద్, తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి, ఎంపీడీవో వై.రామకృష్ణ, హైస్కూల్ ఎఫ్ఏసీ సత్యనారాయణ, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం


అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ సుజాత

తోట్లవల్లూరు: పౌష్టికాహారంతో మంచి ఆరోగ్యం లభిస్తుందని ఉయ్యూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు తోతోట్లవల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ సుజాత తెలియజేశారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా తోట్లవల్లూరు, మల్కాపురం అంగన్‌వాడీ కేంద్రంలో తల్లులకు, గర్భిణులకు, చిన్నారులకు శనివారం పౌష్టికాహారంపై అవగాహన కల్పించారు. ఆకుకూరలు, పప్పు, పండ్లు ఎక్కువగా తీసుకోవాలని సుజాత సూచించారు. సరైన ఆహారం తీసుకోనట్లయితే రక్తహీనత ఏర్పడే అవకాశం ఉందన్నారు. పప్పు, ఆకుకూరలు, పండ్లు ఉపయోగాలు తెలియజేసి, రాగి జావ పంపిణీ చేశారు. ఎంఎస్‌కే జే. శివలీల, అంగన్‌వాడీ కార్యకర్తలు విజయకుమారి, కోకిలారాణి, భాగ్యం, మల్లీశ్వరి, సలోమి, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై ప్రజావేదిక



పామర్రు (పమిడిముక్కల): మండల పరిధిలో గత ఏడాది నిర్వహించిన ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీపై ప్రజా వేదిక శనివారం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సుధా ప్రవీణ్ మాట్లాడుతూ 1-4-2021 నుంచి 31-03-2022 వరకు మండల గ్రామాల్లో ఉపాధి హామీ, పంచాయతీ రాజ్, ఎస్ఎస్ఏ శాఖల ద్వారా చేపట్టిన పనులను తనిఖీ చేశారన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనుల్లో రూ.7,221 హనుమంతపురం, వేల్పూరు, అమీనాపురం గ్రామాల్లో మస్టర్‌లో కూలీల హాజరు నమోదులో మేట్లు తప్పుల వలన వారి నుంచి రికవరీ చేశామన్నారు. పంచాయతీ రాజ్ శాఖ ద్వారా చేపట్టిన పనుల్లో రూ.14,945 రీకవరీ చేయాలని ప్రిసైడింగ్ అధికారి ఆదేశాలు జరీ చేశారని అన్నారు. పంచాయతీ రాజ్‌శాఖ ప్రిసైడింగ్ ఆఫీసర్ వీ శ్రీలత, వైస్ ఎంపీపీ కె.మహేష్, ఎస్ఆర్‌పీలు కె.సీతారామయ్య, సీహెచ్.రామచంద్ర, వివిధ గ్రామాల కూలీలు, నాయకులు ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు


విజేతలైన ఉపాధ్యాయ క్రీడాకారులు

గుడివాడటౌన్: కృష్ణ కల్చరల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న టీచర్స్ ప్రీమియర్ లీగ్-3 (టీపీఎల్-3) షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు శుక్రవారం రాత్రి ముగిశాయి. 24 మంది సభ్యులతో కూడిన 12 జట్లు పోటీలు మార్చి 21న ప్రారంభించగా శుక్రవారం రాత్రి ఫైనల్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో శివనాగేశ్వరరావు-రమేష్ జట్టు ప్రథమ స్థానం, మృత్యుంజయ-రత్నదాస్ జట్టు ద్వితీయ స్థానం, ప్రకాశ్-సురేష్ జట్టు మూడోస్థానం, హరికిరణ్-చలసాని రవి జట్టు నాలుగో స్థానం సాధించినట్లు తెలిపారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కేఎస్‌బీ శర్మ, ఆర్‌వీఎల్ నరసింహారావు, అసోసియేషన్ అధ్యక్షుడు పీవీ సత్యన్నారాయణ, కార్యదర్శి ఏఎస్‌వీ ప్రసాదు, మడకా ప్రసాద్, డి.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

తృణ ధాన్యాలు ఆరోగ్యానికి మేలు

కైకలూరు: తృణ ధాన్యాల వినియోగం వల్ల తల్లీబిడ్డల ఆరోగ్యం బాగుంటుందని కైకలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి అన్నారు. కైకలూరు వెలంపేట 16వ వార్డు అంగన్‌వాడీ కేంద్రం వద్ద పోషణ్ పక్వాడ కార్యక్రమంలో శనివారం తృణ ధాన్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 12 మంది చిన్నారుల సామూహిక అన్నప్రాసన కార్యక్రమాన్ని సర్పంచ్ ప్రారంభించారు. కైకలూరు ఐసీడీఎస్ ప్రాజక్టు సీడీపీఓ బి.ఆనంద్‌బాబు, సూపర్‌వైజర్ లావణ్య, అంగన్‌వాడీ కార్యకర్తలు సుజాత, లీలాకుమారి, మీనాకుమారి పాల్గొన్నారు.

కైకలూరు(కలిదిండి): గ్రామాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు అద్భుతంగా పనిచేస్తున్నాయని కలిదిండి ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు అన్నారు. పోషణ్ పక్వాడలో భాగంగా శనివారం కోరుకొల్లు పీహెచ్‌సీ వద్ద తృణధాన్యాలపై అవగాహనకార్యక్రమానికి హాజరయ్యారు. ర్యాలీలో పాల్గొన్నారు. సీడీపీఓ బి.ఆనందబాబు, వైద్యులు బాలకుమార్, ఉషారాణి, సూపర్‌వైజర్ కృష్ణకుమారి, అంగన్‌వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

పోటీ పరీక్షలో విద్యార్థుల ప్రతిభ

పామర్రు: ఏలూరు జిల్లాలో ఇంజినీరింగ్ సిండికేట్ నిర్వహించిన జనరల్‌నాలెడ్జి, సైన్సు ప్రతిభా పరీక్షలో తమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారని ఏఎస్ఎం హైస్కూల్ ప్రిన్సిపాల్ పూర్ణచంద్రారెడ్డి శనివారం తెలిపారు. ఫిబ్రవరిలో పోటీలు జరగ్గా శనివారం ఫలితాలు విడుదల చేశారని వివరించారు. బహుమతులు సాధించిన 28 మంది విద్యార్థులను, శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను ప్రిన్సిపాల్, హెచ్ఎం శర్మ ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు.